


నేటి దినపత్రిక
# సూర్య
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
మంగళవారం 28, నవంబర్ 2023



# మొదటి సారి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు

-బిజెపి వస్తే బిసి సీఎం
ఫామ్ హౌస్ సీఎం అవసరమా
-3వతేదీన కేసీఆర్ ఓటమి తప్పదు
-ప్రతి కోన ఒక్కటే గాన..
బిజెపి ఫర్ తెలంగాణ
- అవినీతి కేసీఆర్ జైలుకు పంపిస్తాం
-తెలుగులో మాట్లాడి సభికుల్లో ఉత్సహం నింపిన ప్రధాని

2 లో..



**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్27,మేజర్ న్యూస్ (సూర్య):**
అసెంబ్లి ఎన్నికల్లో మొదటి సారి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ,బిసి వ్యక్తిని సిఎంను చేస్తామని భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం మహబూబాద్ పట్టణంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ నాయక్ గెలుపు కోరుతూ సకల జనుల విజయ సంకల్ప సభను ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజవర్గ అభ్యర్థులతో కలసి సకల జనుల విజయ సంకల్ప సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్నారు.

## పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా ఎన్నికల అధికారిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి
అసెంబ్లీ నియోజకవర్గంలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



2 లో..

## అవినీతి బీఆర్ఎస్ కు గద్దెదించాలి

- హరీష్ రావు నోటిదూలతో రైతు బంధు ఆగింది
- కేసీఆర్ అరాచక పాలనతో ప్రజలు బేజారు
- డోర్నకల్ నియోజకవర్గంలో అణచివేత పెరిగింది
- రాంచంద్రు నాయక్ గెలుపుతో మరింత అభ్యున్నతి
- పీసీపీ చీఫ్ రేవంత్ రెడ్డి

2 లో..

**మరపెడ, నవంబరు 27,మేజర్ న్యూస్ (సూర్య)**
బీ30వ తేదీన జరిగే ఎన్నికల్లో అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని, ప్రజలను మోసగించి పదేళ్లు నిరంకుశ పాలన సాగించిన కేసీఆర్ ను గద్దెదించాలని పీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జరిగిన ప్రజా విజయభేరి సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.



# అవినీతి బీఆర్ఎస్ కు గద్దెదించాలి



డోర్నకల్ కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రునాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు 40వేల మంది ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రైతు బంధు ఈ నెల 3వతేదీ వరకు అందివ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోరినా పట్టించుకోలేదని, చివరకు 28వ తేదీన వేసేందుకు అనుమతి లభించిందన్నారు. అయితే మంత్రి హరీష్ రావు నోటి దూల కారణంగా నేడు రైతులకు రైతు బంధు అందకుండా పోయిందని, సాక్షాత్తు ఎన్నికల కమిషన్ హరిష్ రావు ఎన్నికల మోడల్ కండక్ట్ కోడ్ ఉల్లంఘించటం వల్లే రైతు బంధు నిలిపివేస్తున్నట్లు తెలిపిందన్నారు. అయితే రైతులు ఎవ్వరు బెంగ పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.15వేలు రైతులకు బంధు అంస్తామని, కౌలు రైతులకు సైతం సాయం అందిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంతోనే అన్ని విధాల మేలు జరుగుతుందని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. డోర్నకల్ గిరిజనులు ఎన్నో ఏళ్లుగా అణచివేతకు గురవుతున్నారని, ఇక్కడి ప్రజలకు కనీసం గ్రామానికి ఓ సింగిల్ టీచర్ పాఠశాలలు లేవన్నారు. డోర్నకల్ నియోజకవర్గం అయినప్పటికీ అభివృద్ధికి నోచుకోవటం లేదన్నారు. కనీసం విద్యా వసతులు, వసతి గృహాలు కూడా లేక డోర్నకల్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేవలం రెడ్యానాయక్ కుటుంబం తలా ఒక శాఖ పంచుకుని దోచుకుని, వారు వారి అనుచరులు మాత్రమే ఎదిగారని ప్రజలు మాత్రం వెనుకబడి పోయారన్నారు. రాంచంద్రునాయక్ ను గెలిపిస్తే ప్రతి మండలానికి ఓ ప్రభుత్వ జూనియర్ కళాశాల, డోర్నకల్ లో డిగ్రీ కళాశాల, ప్రతి గ్రామానికి సింగిల్ టీచర్ పాఠశాలలు, రైతులకు మిర్చి యార్డు, సాగు నీటికోసం కృష్ణా జలాలు, ధాన్యం యార్డు ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల కరెంటు ఫ్రీ, రూ.2500 చేయూత, యువతకు ఉపాధి కలప్పన, విద్యార్థుల ఉన్నత విద్యకు భరోసా ప్రాంత అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలు,సీఎం కేసీఆర్ లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని, ఎన్నికల్లో గెలుపు కోసం ప్రజల వద్దకు వస్తున్నారని, ఇన్ని రోజులు ప్రజలు ఇబ్బందులు పడ్డా పట్టించుకోలేదన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు రాంచంద్రునాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి




**ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 27 (మేజర్ న్యూస్)**

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి అంకిత్ అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్ లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రచార సమయం ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో నవంబర్ 28 సాయంత్రం 4గంటలకు, ముగుస్తుందని, అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈవిఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కే. సత్యపాల్ రెడ్డి, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి సారి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు

బహిరంగ సభలో పాల్గొన్న మోదీ అధికార బీఆర్ఎస్ పై విరుచుకుపడ్డారు. కెసిఆర్ పాలనపై ప్రజలు విసుగు చెందారని, నిరంకుశ పాలనను 3వ తేదీన కేసీఆర్ ఓటమి చెందుతున్నాడన్నారు. తెలంగాణ వస్తే నిధులు, నియామకాలు ఇస్తాడని చెప్పి కన్నీళ్లు తెప్పించడాని ప్రజలను మోసం చేశాడని అన్నారు.మోదీ గ్యారంటీ అంటే గ్యారంటీగా పూర్తయ్యే గ్యారంటీ అని అన్నారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్,బీఆర్ఎస్ మాత్రమే నాశనం చేశాయని ఆరోపించారు.బీజేపీ మంత్రివర్గంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం ఉంటుందన్న మోదీ తెలిపారు. గతంలో కేసీఆర్ దిల్లీకి వచ్చి భారతీయ జనతా పార్టీతో కలుస్తామని అడిగారని చెప్పారు.తన వారసుడిని సీఎంగా చేస్తే.. తమ పార్టీతో కలుస్తామని కేసీఆర్ అడిగారన్నారు. కేసీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించడంతో బీజేపీని తిట్టడం మొదలుపెట్టారని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు అంధ విశ్వాసాలపై నమ్మకం ఎక్కువ అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.అంధ విశ్వాసాలను నమ్మి సచివాలయాన్ని కూల్చారని ఆరోపించారు.కేసీఆర్ తన మూఢ నమ్మకాలతో ప్రజాధనం వృథా చేశారని మండిపడ్డారు. మూఢ నమ్మకాలకు బానిస అయిన సీఎం మనకు అవసరమా అని ప్రశ్నించారు.ఫామ్‌హౌజ్ నుంచి బయటకు రాని ఈ సీఎం మనకు అవసరమా అని కేసీఆర్ను ఉద్దేశించి ప్రజలను ప్రశ్నించారు. బీఆర్ఎస్ అవినీతిపరులను జైలుకు పంపిస్తామని సంకల్పం తీసుకున్నామని చెప్పారు. సాగు నీటి ప్రాజెక్టుల్లో అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపేది తెలంగాణ బీజేపీ సర్కార్ అని పేర్కొన్నారు. రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేసిన వారిని జైలుకు పంపేది తమ ప్రభుత్వమే అని మోదీ స్పష్టం చేశారు. ప్రజలను కలవని సీఎం, సచివాలయానికి రాని సీఎం మనకు అవసరమా? అని మోదీ ప్రశ్నించారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి అభ్యర్థి హుస్సేన్ నాయక్,భూక్య సంగీత,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుందాం

**ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే నాకు వచ్చే జీతం లో సగం నియోజకవర్గ పేద విద్యార్థుల చదువుకు ఉపయోగిస్తా**

**వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు**

వర్ధన్నపేట నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య ): వర్ధన్నపేట నియోజకవర్గం వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట,కొత్తపల్లి,ల్యాబార్తి, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి కేఆర్ నాగరాజు ప్రచారం నిర్వహించారు. ఏ గ్రామానికి వెళ్లిన మంగళారతులతో డప్పు సప్పులతో పూలమాలతో స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని నన్ను ప్రజలు ఆప్యాయంగా ఆదరిస్తున్నారని నన్ను గెలిపిస్తే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు క్రమశిక్షణగా న్యాయం చేస్తానని అన్నారు.అలాగే నేను గెలిచిన తర్వాత ప్రభుత్వం నాకు ఇచ్చే జీవితంలో సగం పేద విద్యార్థుల చదువుకు ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని నేను ప్రచారంలో ఏ గ్రామానికి వెళ్లిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,దళితులకు మూడెకరాలు భూమి,దళిత బంధు ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని కానీ ఆరూరి రమేష్ నియోజకవర్గంలో ఐదు ఇండ్లు కట్టుకున్నారని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా ఇసుక మాఫియా, భూమాపియా చేసుకుంటూ వందల ఎకరాలు సంపాదించారని ఆరోపించారు. ఈనెల 30 న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించి సోని అమ్మకు బహుమతిగా ఇస్తామని ప్రజలను అభ్యర్థించాడు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , కిసాన్ చల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, వరంగల్ ఎస్సి విభాగం అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య,వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రస్తుత ఇంచార్జ్ మండల అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద బిజేపీ శక్తులను ఓడించండి

## సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్..

కేసముద్రం,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): మతోన్మాద బిజెపి శక్తులను ఓడించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ అత్యవసర సమావేశం కామ్రేడ్ మార్తినేని పాపారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, సాదుల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ,రాష్ట్ర,ప్రభుత్వాలు 10 ఏండ్ల పాటు అధికారంలో ఉండి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా బడా పెట్టుబడిదారులకు ద్వారాలు తెరిచి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి చౌకగా అప్పజెప్పుతున్నారని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో



బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కి ఇప్పుడు కూడా అదే రాగంతో ఎన్నికల బరిలో ఉందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ ,నియామకాలు చేపట్టక పోవడం వలన ఎంతో మంది యువతీ, యువకులు నిరాశకు గురై తమ ప్రాణాలను వదులుకున్నారని ,ఇది ముమ్మాటికీ బిఆర్ఎస్ ప్రభుత్వ హత్యలేనని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పదేళ్లలో నిరుపేదలకు రేషన్ కార్డు ఇవ్వలేని ప్రభుత్వం ఏదైనా ఉన్నదా అంటే అది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. ఇప్పటికైనా మేధావులు , విద్యార్థులు ,ఉద్యోగులు, సకల జనులు మేల్కొని మతోన్మాద బిజెపిని ఓడించాలని,అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలో భూ కబ్జాదారులను ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గునిగంటి రాజన్న ,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు బొబ్బల యాకూబ్ రెడ్డి ,సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కావటి నరసయ్య, వేల్పుగొండ సావిత్ర ,జాటోతు వెంకన్న , గోడిశాల వెంకన్న ,పార్టీ సభ్యులు గంజి సంజీవరెడ్డి, ముద్ర కోల శ్రీను, పుట్ట ముత్తయ్య , కదిర రాజు, పోతురబోయిన ఉప్పలయ్య, సుంకరి వెంకన్న, లాకావత్ బాలు ,ఏనుగు సూరారెడ్డి , సారయ్య, నీరుటి జలంధర్, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తున్న ఐజేయూ కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్. కే సల్మాన్ పాషా.





**కార్తీక పౌర్ణమి రోజునే అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న సల్మాన్ పాష నిండు మనసుతో సల్మాన్ ను ఆశీర్వదించిన అయ్యప్ప స్వాములు.**

కొత్తగూడ నవంబర్ 27 (మేజర్ న్యూస్ ( సూర్య). తన మతం వేరైనా పాటించే మత ధర్మం వేరైనా, మనుషులందరూ ఒకటేనని నమ్మిన ఆ ముస్లిం యువకుడు, ప్రతి ఏటా కార్తిక పౌర్ణమి రోజున అయ్యప్ప మాల దారులకు గత నాలుగేళ్లుగా , తన స్వంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన షేక్ సల్మాన్ పాషా, అనే యువకుడు గత నాలుగు సంవత్సరాలుగా,కార్తీక పౌర్ణమి రోజున అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తూ వస్తున్నాడు. మత చాందస భావనలు పెరిగిపోయి, కులాలు మతాలుగా విడిపోయిన నేటి సమాజంలో, తాను ఆచరించే ఇస్లాం ధర్మాన్ని పాటిస్తూనే అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం పలువురిని విశేషంగా ఆకర్షిస్తుంది. దీనిపై సల్మాన్ పాషాను వివరణ కోరగా,కులాలు మతాలుగా విడిపోయిన మనుషుల తీరును చూసి తనకెంతో బాధ కలిగిందని ఆచరించే ధర్మాలు వేరైనా, దైవ స్వరూపం ఒకటేనని ,ఈ విషయాన్ని అందరూ గ్రహించి సర్వ మానవ సౌభ్రాతృత్వం తో మెలగాలని చిరు ఆశతో తాను ఈ చిన్న ప్రయత్నాన్ని మొదలు పెట్టానని, కుల ,మత రహిత సమాజ ఏర్పాటుకు తన వంతుగా తాను ఈ ప్రయత్నం చేస్తున్నట్లు సల్మాన్ పాషా తెలిపారు . ఈ కార్యక్రమంలో గురుస్వామి యాదగిరి గోవర్ధన్, రాజన్ బాబు, యాదగిరి కిరణ్, నరేష్, వాసం వీరస్వామి, వట్టం సుదర్శన్, అశోకు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ జెండా రెపరెపలు

## కాంగ్రెస్ గెలుపు తధ్యం అంటున్న గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య.....

నెల్లికుదురు నవంబర్27 మేజర్ న్యూస్(సూర్య) ఎన్నికల నేపథ్యంలో విస్తృతంగాచేస్తున్న ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతూ కాంగ్రెస్ జెండాలను ఎగరవేస్తున్నారని గ్రామశాఖఅధ్యక్షులు రత్నపురం యాకయ్య అన్నారు. సోమవారంమండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షులు యాకయ్య ఆధ్వర్యంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి,మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు లతోకలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈసారి ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీ కచ్చితంగా గెలుస్తుందనిప్రజలందరూ అధికార పార్టీలు చేసే మోసాల నుండి మేలుకున్నారని,ప్రతి



వర్గానికి న్యాయం చేకూరాలంటేఇందిరమ్మ రాజ్యం రావాలనిఅన్నారు. వివిధ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారనిఅన్నారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ గుండ్లపల్లి యాకయ్య,మునిగలవీడు మాజీ సర్పంచ్ నాయకులుపట్నం శెట్టి నాగరాజు,పులి వెంకన్న,కుమ్మరి కుంట్ల మౌనేందర్,మద్ది రాజేష్,సలగు పూర్ణచందర్,గుగులోతు నరేష్,వెన్నం క్రాంతి రెడ్డి,గొట్టిముక్కులవీరారెడ్డి,గడ్డం అరుణ్ కుమార్,సట్ల యాకయ్య,భూతరాజ్ శ్రీనివాస్,ఆకుల కొమురయ్య,హెచ్ మల్లేష్, రవి, మురళి, యాకూబ్,సలుగు వీరేష్, తదితరులు ఉన్నారు

# శంకరన్న హ్యాట్రిక్ తథ్యం

## బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అన్నపాక వెంకన్న...

**కేసముద్రం,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య):**



మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తిరిగి బానోత్ శంకర్ నాయక్ హ్యాట్రిక్ సాధించటం తథ్యం అని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ కేసముద్రం మండల అధ్యక్షులు అన్నపాక వెంకన్న అన్నారు. సోమవారం వెంకన్న మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సారథ్యంలోని బారాస ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తో పాటు రైతుబంధు, రైతు బీమా దళిత బంధు, కేసీఆర్ కిట్టు పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. రైతు పక్షపాతిగా రైతులకు రైతు బీమా, రైతు బంధు పథకాలు అమలుపరుస్తూ వ్యవసాయానికి ఉచిత 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న మహనీయుడు సీఎం కేసీఆర్ అన్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మానుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కాకముందు ఎలా ఉంది. శంకరన్న ఎమ్మెల్యే అయిన తర్వాత చేసిన అభివృద్ధిని పోల్చి చూసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. దళిత బంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నందున దళితులంతా కేసిఆర్ రుణం తీర్చుకోవాలని, అందుకోసం కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నపాక వెంకన్న ప్రజలను కోరారు.

# మరి మిట్ట లోజోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం



గూడూరు నవంబర్ 27 మేజర్ (సూర్య): ఆదివారం రోజున మండల కేంద్రంలోని మరి మిట్ట గ్రామపంచాయతీ పరిధిలో బ్లాక్ కాంగ్రెస్ కత్తి స్వామిఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిమురళి నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపూరి రవీందర్ రెడ్డి కన్నబోయిన వెంకన్న ఎర్రయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు సుధీర్ బంధాలగడ్డ గ్రామస్తులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ అభ్యర్థి శంకర్ నాయక్ గెలుపుకై జోరుగా ప్రచారం

గూడూరు నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని అయోధ్య పురం గ్రామపంచాయతీ పరిధిలో బారాస రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి మహబూబాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ గెలుపుకై ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటేసి భారత అభ్యర్థిని గెలిపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో భీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి , గ్రామ సర్పంచ్ తులసి రామ్ , గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్యం సుధాకర్ నలమాస యాకయ్య, అనపురపు సుధాకర్, తంగ్గెళ్లపల్లి లక్ష్మీనారాయణ, వంగపండ్ల మల్లేష్,అనపురపు యాకయ్య, అనపురపు శ్రీనివాస్ కాల్సాని శ్రీనివాస్, బొద్దుల ఆనంద్, అనపురపు వెంకన్న, మొగులగాని బిక్షపతి, బొద్దుల శ్రీనివాస్,వేముల సతీష్,బత్తుల ఐలయ్య, ఉపేందర్, మైపాషా, రవీందర్, జీవన్, సురేష్, శ్రీకాంత్, ప్రశాంత్, సాగర్, చందులాల్, బారాస కార్యకర్తలు పాలొగొన్నారు..



# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించుకుందాం

**భూక్యా మురళి నాయక్ ను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి కానుకగా ఇస్తాం.**

ఇనుగుర్తి నవంబర్ 27 మేజర్ న్యూస్( సూర్య): ఇనుగుర్తి మండల లోని కోమటిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు ,ఉమ్మడి కోమటిపల్లి గ్రామపంచాయతీ లోని తండాల ను బలోపేతం చేస్తూ గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ రావుల మల్లేశం మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ మల్లం యాకయ్య ఆధ్వర్యంలో 500 బైక్ లతో ర్యాలీ నిర్వహించారు. టిఆర్ఎస్ చేస్తున్నటువంటి అరాచక పాలనను ఉద్దేశిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీని విజయవంతం చేశారు ఈ ర్యాలీతో మురళి నాయక్ 50 వేల మెజార్టీతో గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు . తెలంగాణ ఇచ్చినటువంటి సోనియాగాంధీకి



మహబూబాబాద్ నియోజకవర్గ నుండి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి కానుకగా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు ఉన్నారని. ఈ యొక్క ప్రచారంలో వారు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు వార్డు సభ్యులు కాంగ్రెస్ యువ కమిటీ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటిస్తూ విధులు నిర్వహించాలి..

**సిఆర్పిఎఫ్ బలగాలకు దిశా నిర్దేశలను జారీ చేసిన ఎస్పి గౌష్ ఆలం**

**గోవిందరావుపేట, నవంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య)**



ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పిలుపునిచ్చారు. ఈ నెల 30 వ తేదీన జరుగు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగటానికి గాను జిల్లా పోలీస్ బాలగాలతో పాటు సిఆర్పిఎఫ్ బలగాలను జిల్లాకు కేటాయించడం జరిగింది. పసర పోలీస్ స్టేషన్ పరిధి లో గల స్థానిక కొండరెడ్డి ఫంక్షన్ హాల్ లో ములుగు జిల్లా ఎస్పి గౌస్ ఆలం సిఆర్పిఎఫ్ సెక్షన్ అధికారులు సిబ్బందికి ఎన్నికలకు సంబంధించి సోమవారం బ్రీఫింగ్ ఇవ్వటం జరిగింది. ఈ బ్రీఫింగ్ లో ఎస్పీ ఎన్నికలకు సంబంధించి పార బలగాలు పాటించవలిసిన విధి విధానాలు తెలియచేసారు. పసర ఏజెన్సీ ప్రాంతం లో ఉండటం, మావోయిస్టు ప్రాబల్యం ఎక్కువగా ఉన్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందించారు. అంతే కాకుండా ఎలాంటి అవంచనియా సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్, పస్రా సీఐ శంకర్, ఎస్సై షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

# "అత్యంత వైభవోపేతంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు"



**శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు..**

జనగామబ్యూరో నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ హనుమత్ రామనాథ సహిత శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో పవిత్ర కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పౌర్ణమి కలిసి రావడంతో భక్తులు శ్రీ రామనాథ స్వామికి రుద్రాభిషేకాలు జరిపారు. దేవస్థాన ప్రధానార్చకులు జ్యోతిష్య రత్న, శిరోమణి, మహర్షి, పురోహిత సార్వభౌమ డాక్టర్ మోహనకృష్ణ భార్గవ వైదిక నేతృత్వంలో, దేవస్థాన కమిటీ నిర్వహణలో సామూహిక సత్యనారాయణ వ్రతములు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు, పలువురు దంపతులు ఈ వ్రతాల్లో పాల్గొని ఆరాధనలు జరిపారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ శివకేశవ ప్రీతికరమైన కార్తీక మాసంలో అత్యంత విశేషమైన, ముక్తిప్రదమైన సామూహిక సత్యనారాయణ వ్రతములను ప్రతీ సంవత్సరం వైభవంగా నిర్వహిస్తున్నామని, భగవత్కృపతో ఈ సంవత్సరం మరింత ఘనంగా జరిపినట్లు తెలిపారు. ఇటువంటి వ్రతాల్లో పాల్గొనడం ద్వారా సమస్త పాపాలు, దుఃఖాలు తొలిగిపోవడమే కాకుండా అఖండ సిరిసంపదలు, భోగభాగ్యాలు కలుగుతాయని అన్నారు. దేవస్థానంలో సామూహికంగా జరిపే వ్రతాల్లో వేయిరెట్లు అధిక పుణ్యఫలితాలు లభించడమే కాకుండా, కుల మత వర్గ జాతి భేదాలు లేకుండా పరస్పర అభిమానాలని పెంపొందించుకోవడానికి దోహదపడతాయన్నారు. ఈ పూజా కార్యక్రమాలలో కమిటీ సభ్యులు గజ్జెల నర్సిరెడ్డి, జక్కా నర్సిరెడ్డి, కందాడి యాదగిరి రెడ్డి, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, సత్యనారాయణ, వేణుగోపాల్, హనుమారెడ్డి, నాగరాజు, రవి, ప్రీతం, సంజీవ, ఉపేందర్ రెడ్డి, మల్లారెడ్డి పాటుగా అర్చకులు శాయితేజ భార్గవ, పోచన్న భార్గవ, యాదగిరి భార్గవ, కీలుభట్టార్ రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి



కేసముద్రం,ఇనుగుర్తి నవంబర్ 27మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ కు భారీ మెజారిటీతో గెలిపించుకొని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా గాంధీ ఋణం తీర్చుకోవాలని కాంగ్రెస్ యువ నాయకులు సట్ల ప్రభాకర్ అన్నారు. మండలం లోని కోరుకొండపల్లి గ్రామానికి చెందిన సట్ల ప్రభాకర్ , కర్ణ గంటి వెంకట్ రెడ్డి, లక్ష్మంపురం, మరియు గాంధీ మోహన్ రెడ్డి, దన్నసరి సోమవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ సంక్షంలో కాంగ్రెస్ మేనిఫెస్టో పట్ల ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీ గెలుపుకు తన వంతు సహాయ సహకారాలు అందించే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మురళీ నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనతో విసుగు చెందిన యువత కాంగ్రెస్ పార్టీ వైపు రావడం శుభ పరిణామం అన్నారు. అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టో పట్ల ప్రజలు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువతదేనని, ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పని చేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసంబిఆర్ఎస్ ను వదిలిన కళ్యాణ్

**భరత్ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు.....**

నెల్లికుదురు నవంబర్27 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసంవివిధ పార్టీల నుండి పెద్ద పెద్ద నాయకులుపార్టీలు మారినప్పటికీ,అధికార పార్టీ నుండిఎలక్షన్ కోడ్ వెలవడిననాటి నుండిఎలక్షన్తేదీ దగ్గర పడినప్పటికీ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసంచేరికలు కొనసాగుతున్నాయనిమండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలోమండలంలోని నల్లగుట్టతండా ఉప సర్పంచ్ గూగులోతుకళ్యాణ్ ,వార్డ్ మెంబర్లు గూగులోతు గోపాల్, గూగులోతుమంగీలాల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆనంతరంవారు మాట్లాడుతూ అధికారపార్టీతోప్రజలు విసుకు చెందారని,కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలందరూ కోలుకుంటారనిఈ ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీవిజయమే లక్ష్యంగాప్రజలు కార్యకర్తలు దూసుకుపోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలోడిసిసి ఉపాధ్యక్షులు గుగులోతుబాలాజీ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదల్ల యాదవ రెడ్డి,వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతుసురేష్,సీనియర్ నాయకులురాజు నాయక్,శ్రీనివాస్,లచ్చు,భానోతు రమేష్,దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

